కార్యకర్తలను కాపాడుకుంటా..

● ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట : కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం దుగ్గొండి మండలం బంధంపల్లి, నెక్కొండ మండలం రెడ్లవాడ(మహబూబ్ నాయక్ తండా), బొల్లికొండ, గుండ్రపల్లికి చెందిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు, నల్లబెల్లి మండలం కన్నారావుపేట, కొండాపూర్ గ్రామానికి చెందిన సర్పంచ్ గూబ తిరుపతమ్మరాజుతో పాటు, గణేష్‌నగర్, మురళినగర్, రేగులగడ్డ తండాల కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలు, చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామం నుంచి పలువురు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సమక్షంలో చేరారు. పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్నతో పాటు పలు మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బీఆర్‌ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

పరామర్శ..

దుగ్గొండి : మండలంలోని తిమ్మంపేటకు చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు బోదె యాకారెడ్డి అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. కాగా యాకారెడ్డి మృతదేహాన్ని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సందర్శించి నివాళులర్పించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట సర్పంచ్ మోడెం విద్యాసాగర్, దొనపాటి జనార్ధన్‌రెడ్డి, తోటకూరి రాజు, అనుమాండ్ల సమ్మిరెడ్డి, మోడెం రాజమౌళి, బీరం ప్రభాకర్‌రెడ్డి, సాంబరెడ్డి, భాస్కర్‌రెడ్డి, శంకర్, రమేష్, అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి



నర్సంపేట: ధర్నా చేస్తున్న నాయకులు



గీసుకొండ: కొనాయిమాకుల వద్ద రాస్తారోకో

నర్సంపేట : ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీల వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని ఎంఎస్పీ నియోజకవర్గ కో ఇన్‌చార్జ్ తడుగుల విజయ్, ఎంఎస్పీ జాతీయ నాయకుడు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కల్లెపల్లి ప్రణయ్‌దీప్ డిమాండ్ చేశారు. ఈ మేరకు తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాలు చేపట్టిన దీక్షలు బుధవారం ఐదో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్‌లో ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో చాతల్ల రాజేష్, చిలుక నగేష్, చిలుక సాంబయ్య, దార రవి, మాసు రాజు, సౌరపు రాజు, ఎర్రొల్ల అనిల్, మునిగె యాకుబ్, బానాల రమేష్, బోయిని వెంకటస్వామి, కొలకనూరి నిరంజన్, మాదాసి బాబు, గుండేటి వీరేష్, గొర్రె అనిల్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ చేయాలంటూ రాస్తారోకో..

గీసుకొండ : పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలంటూ మండలంలోని కొనాయమాకుల వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు బుధవారం రాస్తారోకో చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కట్ల రాజశేఖర్, జిల్లా, మండల నాయకులు చాతల్ల రమేశ్, ఇనుముల పూర్ణయ్య, చిన్నపెల్లి రవి, పోడేటి యాకయ్య, అఖిల్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

శక సంవత్సరానికి జీసస్ క్రైస్ట్ నాంది

మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట : దేశంలో శక సంవత్సరానికి నాంది పలికింది జీసస్ క్రైస్ట్ అని, లౌకిక వాదాన్ని మత సామరస్యాన్ని కొనసాగించేది కేవలం కాంగ్రెస్ పార్టీ అని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఈ మేరకు పట్టణంలోని సిటిజన్ క్లబ్‌లో బుధవారం డివిజన్ క్రిస్టియానిటి ఫ్యామిలీ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాధవరెడ్డి మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం క్రిస్టియన్ మైనార్టీలను అణచివేస్తూ మత, కుల రాజకీయాలు చేస్తోందన్నారు. భారతదేశం అనేక కులాలకు, మతాలకు పుట్టినిల్లు అని, దేశ ప్రజలందరూ ఐక్యతతో కుల మతాలకతీతంగా జీవనం సాగించాలన్నారు. రాబోయే రోజుల్లో క్రిస్టియన్లకు అండగా ఉంటామని, వారంతా కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని అన్నారు. పాస్టర్ ఆనంద్‌రాజ్, అనిల్‌కుమార్, తక్కళ్లపల్లి రవీందర్‌రావు, పాలాయి శ్రీనివాస్, రాజేందర్, సాంబయ్యగౌడ్ పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న దొంతి మాధవరెడ్డి

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



నెక్కొండ : విద్యార్థి దశ నుంచే ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలని ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు వి.వి రమణ అన్నారు. నెక్కొండ హైస్కూల్‌లో బుధవారం యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్యాంక్ ఖాతాలు, సేవింగ్, సైబర్ బ్యాంక్ నేరాలు, ప్రధాన మంత్రి సురక్ష యోజన, బీమా యోజన తదితర విషయాలపై ఆయన వివరించారు. ఈ సమావేశంలో బ్యాంక్ మేనేజర్ అనీఫ్, భాస్కర్, ఉపాధ్యాయులు కిషోర్, నర్సయ్య, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనుల అడ్డగింత

పంచాయతీ తీర్మానం లేకుండానే పనులు

వర్ధన్నపేట : మండలంలోని దమ్మన్నపేటలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను 5వ వార్డు సభ్యుడు అవసరమున్న చోట కాకుండా వేరే చోట ఎలా నిర్మాణం చేస్తారని వార్డు సభ్యుడితో పాటు స్థానికులు పనులను అడ్డుకున్నారు. దీంతో బుధవారం గ్రామస్తులకు నిర్మాణ పనులు చేయిస్తున్న నిర్వాహకులకు తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకోవడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో వారు అక్కడికి చేరుకున్నారు. వార్డు ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తూ గ్రామ పంచాయతీ తీర్మానం లేకుండా పనులు ఎలా చేపడతారని ప్రశ్నించారు. అవసరం లేని చోట పనులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 5వ వార్డు సభ్యుడు నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీలో ఏకపక్షంగా తీర్మానం చేశారని తనకు తెలియకుండా చేయడం జరిగిందన్నారు. కేవలం బీఆర్‌ఎస్ పార్టీ వారికి అనుకూలంగా పనులు చేపడుతున్నారని ఆరోపించారు. నీలం రమేశ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నా వార్డులో పనులు చేయబోమని బీఆర్‌ఎస్ నాయకులు చెబుతున్నారని ఆరోపించారు. తనకు మిషన్ భగీరథ పైప్‌లైన్ కనెక్షన్ ఇవ్వలేదని ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నిస్తే తాను కాంగ్రెస్ కార్యకర్తను కావడం వల్లనే ఇవ్వలేదని బాహాటంగానే చెప్పడం సిగ్గుచేటన్నారు.



పనులను అడ్డుకుంటున్న గ్రామస్తులు

కేంద్రం నిధులతోనే రాష్ట్రంలో పథకాలు

సంగెం : కేంద్ర ప్రభుత్వ నిధులతోనే రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయ్‌చందర్ రెడ్డి అన్నారు. మహా జన సంపర్క్ అభియాన్‌లో భాగంగా నరేంద్రమోదీ తొమ్మిదేళ్ల సుపరిపాలన ఇంటింటికి బీజేపీ కార్యక్రమంలో భాగంగా బుధవారం చింతలపల్లిలో పర్యటించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీకి పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు బుట్టి కుమారస్వామి, జిల్లా కార్యదర్శి మొలుగురి శ్రీనివాస్ నాయకులు బెజ్జంకి శేషాద్రి, వీరయ్య, సతీష్, కృష్ణ, చేరాలు తదితరులు పాల్గొన్నారు.



పథకాలను వివరిస్తున్న విజయ్‌చందర్‌రెడ్డి

మట్టి, బియ్యం సేకరణ

సంగెం : నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో ప్రతీ ఇంటి నుంచి మట్టి, బియ్యం సేకరిస్తున్నట్లు వలంటీర్లు గాలి భిక్షపతి, వెల్దండ సురేష్ తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 ఏళ్లు పూర్తైన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన మేరి మిట్టి, మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా సంగెం, గీసుకొండ మండలాల్లో ఇంటింటి నుంచి మట్టి, బియ్యం సేకరిస్తున్నట్లు తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు



దుగ్గొండి: విద్యార్థులను అభినందిస్తున్న ఎస్సై

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని ఇటుకాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి–2 ఖేలో ఇండియా అథ్లెటిక్ చాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైనట్లు ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు జి.కిరణ్ తెలిపారు. ఈనెల 21న జేఎన్‌ఎస్‌లో జరిగే రాష్ట్రస్థాయి–2 ఖేలో ఇండియా లీగ్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ పోటీల్లో ధరావత్ నీరజ, తాళ్లపల్లి నిఖిత, బొరగాని మనస్విని, బి.రాజేశ్వరీ పాల్గొంటారని అన్నారు. విద్యార్థులను పీఈటీ పెండెల మహేందర్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసచార్య, రమేష్, రవికుమార్, నాజ్‌ఫాతిమా, రాణి, సుధాకర్, రఘుపతి, ప్రభాకర్, నర్సింహా, తాజోద్దీన్, రాములు తదితరులు పాల్గొన్నారు.

అభినందన

దుగ్గొండి: ఇటీవల హనుమకొండలో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి రెజ్లింగ్ పోటీల్లో దుగ్గొండికి చెందిన విద్యార్థులు ప్రతిభ చాటి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఆదర్శవాణి విద్యాలయానికి చెందిన మోటపోతుల శరత్ 50కేజీల విభాగంలో ప్రథమ స్థానంలో నిలువగా, అల్లె రుత్విక్ 62 కేజీల విభాగంలో మొదటిస్థానంలో నిలిచాడు. పులిచేరు సుసన్న, తడుక వరుణలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులను ఎస్సై జక్కుల పరమేష్ బుధవారం అభినందించారు. కార్యక్రమంలో నాగనబోయిన రవి, శశిధరచారి, రమేష్, కార్తిక్, దేవేందర్, భరత్, అంజద్‌పాష, పీఈటీ రాజశేకర్, రాకేష్, రంజిత్ అభినందించారు.

గుడుంబా స్వాధీనం



దుగ్గొండి : మండల కేంద్రం నుంచి లక్ష్మీపురం వెళ్లే ప్రధాన రోడ్డులో బండారిపల్లి క్రాస్‌రోడ్డు వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా నల్లబెల్లి మండలం నందిగామకు చెందిన భూక్యా రాజు 50 లీటర్ల గుడుంబాతో పట్టుబడ్డాడు. ఈ మేరకు నిందితుడిని అదుపులోకి తీసుకుని గుడుంబాను, ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ కిషన్ బుధవారం తెలిపారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సై, పోలీసులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గణనాథుడికి పూజలు



నర్సంపేట: గణనాథుడికి పూజ నిర్వహిస్తున్న కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్, భక్తులు



గణపతికి పూజ చేస్తున్న గోగుల రాణాప్రతాప్‌రెడ్డి



అన్నదానంలో పాల్గొన్న ఉషాదయాకర్‌రావు



ఖానాపురం: అన్నదానం చేస్తున్న ప్రజా ప్రతినిధులు



గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారంలో మట్టి విగ్రహంతో అన్న విశాల్, తమ్ముడు వైభవ్

నర్సంపేట/ ఖానాపురం : గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నర్సంపేట పట్టణంలోని పదో వార్డు పోచమ్మ దేవాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి మూడో రోజు బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్, పోచమ్మ యూత్ అసోసియేషన్ సభ్యులు పూజలు నిర్వహించారు. అలాగే పట్టణంలోని శాంతినగర్ న్యూ షికార్‌ఖాన్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన పూజ, మహా అన్నదాన కార్యక్రమంలో బీఆర్‌ఎస్ యువ నాయకుడు డాక్టర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఖానాపురం మండలంలోని ధర్మరావుపేటలో ఏర్పాటు చేసిన గణనాథుడి వద్ద ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావుప్రజాప్రతినిధులు ప్రత్యేక పూజలు చేశారు.

రాయపర్తిలో అన్నదానం..

రాయపర్తి : మండలంలోని ఊకల్‌లో గణపతి మండపం వద్ద నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో ఎర్రబెల్లి ట్రస్ట్ చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు పాల్గొన్నారు.మైలారం గ్రామంలో యూత్‌సభ్యుల విన్నపం మేరకు చందాగా రూ.90వేలు అందించినట్లు మాజీ ఉపసర్పంచ్ ఈదులకంటి రవీందర్‌రెడ్డి తెలిపారు.

ఎమ్మెల్సీని కలిసిన బీఆర్‌టీయూ నాయకులు



కవితకు మొక్కను అందజేస్తున్న నాయకులు



దుగ్గొండి: గిర్నిబావిలో..

నర్సంపేట : చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించడం కోసం పోరాటం చేసిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను హైదరాబాద్‌లోని నివాసంలో మహిళా అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్‌తో పాటు బీఆర్‌టీయూ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు యాదవ్, అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి, ఆశ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు సంతోష, సూర్యాపేట అంగన్‌వాడీ అధ్యక్షురాలు నాగలక్ష్మి, జనగామ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.రేణుక, నాయకులు రజిత, సువర్ణ, ప్రభ, అన్నపూర్ణ, అంగన్‌వాడీ, ఆశ నాయకులు పాల్గొన్నారు.

క్షీరాభిషేకం

దుగ్గొండి / సంగెం : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పోరాట ఫలితంగానే కేంద్ర కేబినెట్ పార్లమెంట్‌లో మహిళా బిల్లును ప్రవేశపెటడంపై సంతోషం వ్యక్తం చేస్తూ జాగృతి ఆధ్వర్యంలో దుగ్గొండి మండలంలోని గిర్నిబావిలో, సంగెంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద పరకాల నియోజకవర్గ జాగృతి అధ్యక్షుడు మునుకుంట్ల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కవిత చిత్రపటానికి బుధవారం క్షీరాభిషేకం చేశారు. అనంతరం జాగృతి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు తాళ్లపెల్లి సాంబలక్ష్మి మాట్లాడారు. జాగృతి మండల కన్వీనర్ అనుముల పద్మ, కో కన్వీనర్ బృంగిమఠం సంధ్యారాణి, బోడకుంట్ల రజిత, డోకుల రమాదేవి, కోరె లక్ష్మి, వసంత పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కరువు భృతి చెల్లించాలి

నెక్కొండ : రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పెండింగ్ కరువు భృతిని చెల్లించాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు గటిక మల్లయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

చెక్కుల పంపిణీ

గీసుకొండ : మండలంలోని మరియపురంలో బుధవారం పంట నష్ట పరిహారం చెక్కులను రైతులకు సర్పంచ్ అల్లం బాలిరెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కావ్య, ఉపసర్పంచ్ చిరంజీవి, రైతులు పాల్గొన్నారు. అలాగే గ్రామంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పోటీలు నిర్వహించి విజేతలకు నగదు బహుమతులు అందించారు.

తడి, పొడి చెత్త బుట్టలు..

వర్ధన్నపేట : స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మండలంలోని కడారిగూడెంలో వినాయక మండపాల వద్ద పరిశుభ్రంగా ఉండడానికి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో తడి, పొడి చెత్త బుట్టలను సర్పంచ్ మంద సతీష్ ఉత్సవ నిర్వాహకులకు పంపిణీ చేశారు.

శుభ్రతను పాటించాలి

చెన్నారావుపేట : ప్రతీ ఒక్కరు పరిశుభ్రతను పాటించాలని ఎంపీడీఓ భారతి అన్నారు. ఈ మేరకు మండలంలోని ఉప్పరపల్లి హైస్కూల్, కేజీబీవీలలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి తమ పాఠశాలను, గ్రామాన్ని స్వచ్ఛతగా ఉంచడంలో ముందుండాలన్నారు. స్వచ్ఛతా కార్యక్రమాలకు విద్యార్థులే అంబాసీడర్లని అన్నారు. ఎంపీఈఓ శ్రీధర్ రాజు, హెచ్‌ఎం ఉమారాణి, సెక్రటరీ షకీల్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



రాయపర్తి : మండలంలోని కాట్రపల్లికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు రజాక్ తల్లి బాషాబీ బుధవారం మృతిచెందడంతో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు.. బాషాబీ మృతదేహం వద్ద నివాళులర్పించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. పూస మధు, మండల శ్రీధర్, అన్వర్, కత్తి యాకయ్య, ముస్లింలు పాషా, సైదులు, అజ్జు తదితరులు ఉన్నారు.

టిప్పర్ ఢీ.. విరిగిన విద్యుత్ స్తంభం

సంగెం : మట్టి టిప్పర్ విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన సంఘటనలో పెను ప్రమాదం తప్పింది. స్థానికులు తెలిపిన వివరాలు.. టెక్స్‌టైల్ పార్కుకు మొరం తరలిస్తున్న టిప్పర్ మండల కేంద్రంలోని పెట్రోల్ బంకు వద్ద 11 కేవీ విద్యుత్ స్తంభాన్ని ఢీకొంది. స్తంభం విరిగి ఒరిగిపోయింది.

పోషకాహారంపై అవగాహన

రాయపర్తి : మండలంలోని బురహాన్‌పల్లి గ్రామంలో బుధవారం పోషణమాసం నిర్వహించగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కె.సత్యవతి హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ సూదుల దేవేందర్, అంగన్‌వాడీ టీచర్ ఊర్మిళ, ఆయా సరోజన, ఆశ వర్కర్ రాజనర్సమ్మ పాల్గొన్నారు.

పనులు ప్రారంభం

పర్వతగిరి : మండలంలోని హట్యతండాలో బుధవారం గృహలక్ష్మి పథకం కింద మంజూరైన ఇంటి నిర్మాణ పనులను సర్పంచ్ సీలమ్మవెంకట్రామ్ ప్రారంభించారు. అనంతరం అభివృద్ధి కార్యక్రమాలపై బీఆర్‌ఎస్ ఎన్నికల గ్రామ ఇన్‌చార్జ్‌లు గుగులోత్ కిషన్‌నాయక్, చిడిమిళ్ల అశోక్‌ల ఆధ్వర్యంలో సమీక్షా నిర్వహించారు.

ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం



నర్సంపేట : మహిళా సాధికారతకు భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉందని, దేశ నిర్మాణంలో వారిదే కీలకపాత్ర అని జిల్లా మహిళా మోర్చా అధికార ప్రతినిధి చిలువేరు రజనిభారతి అన్నారు. ఈ మేరకు పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్లో బుధవారం చట్టసభల్లో మహిళా సాధికారత బిల్లును ప్రవేశపెట్టిన ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సరోజన, గద్ద సరోజన, తాబేటి అనసూయ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుడి అదృశ్యం



కక్కెర్ల రవీందర్

సంగెం : మండలంలోని పల్లారుగూడకు చెందిన కక్కెర్ల రవీందర్(61) బుధవారం ఉదయం కొత్తగా నిర్మించ తలపెట్టిన స్థలంలో పిల్లర్ గుంతలు ఎంతవరకు తవ్వారో చూడడానికి ఇంట్లోంచి వెళ్లి తిరిగి రాలేదు. గ్రామస్తులను రవీందర్ ఆచూకి గురించి అడిగితే ఆటో ఎక్కి వెళ్లాడని తెలపడంతో ఆటో అతనిని అడిగితే మచ్చాపూర్‌లో దిగినట్లు తెలిపాడని అన్నారు. బంధువులు, తెలిసిన వారిని అడిగినా జాడలేదు. రవీందర్‌కు మతిస్థిమితం సరిగా లేదు. 5ఫీట్ల 3 అంగుళాల ఎత్తు, ఎరుపు రంగు కలిగి ఉన్న రవీందర్ ఇంట్లోంచి బయటకు వెళ్లేటపుడు లైట్ బ్లాక్ కలర్ ప్యాంట్, లైట్ గోధుమ రంగు షర్ట్ ధరించి ఉన్నాడు. రవీందర్ కుమారుడు కక్కెర్ల శ్రవణ్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై భరత్ తెలిపారు. రవీందర్ ఆచూకి తెలిసిన వారు సంగెం పోలీస్‌స్టేషన్–87126 85029, ఎస్సై–87126 85243 నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు.

క్లుప్తంగా

కాంగ్రెస్‌లో చేరిక



రాయపర్తి : మండలంలోని శివరామపురం(మొరిపిరాల ఎక్స్‌రోడ్)కు చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి సమక్షంలో బుధవారం కాంగ్రెస్‌లో చేరినట్లు పార్టీ మండల అధ్యక్షుడు సరికొండ కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్‌కు చెందిన రావు రాజిరెడ్డి, పసునూరి ప్రభాకర్‌రెడ్డి, పసునూరి యాకూబ్ రెడ్డి, మేకల సురేష్, నాగపురి యాకయ్య, సారబుడ్ల వెంకట్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగపురి భిక్షపతి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ చెడుపాక రాజు తదితరులు ఉన్నారు.

విజయవంతం చేయాలి

పర్వతగిరి : వరంగల్‌లో అక్టోబర్ 1వ తేదీన జరిగే తెలంగాణ అంబేడ్కర్ సంఘం(టీఏఎస్) రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ అంబేడ్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య బుధవారం ప్రకటనలో కోరారు. రాష్ట్ర నాయకత్వంతో పాటు ఆయా జిల్లాల ముఖ్య నాయకులు సకాలంలో హాజరు కావాలని తెలిపారు.

మండల కమిటీ ఎన్నిక



మదార్



వల్లె శ్యాం

నెక్కొండ : ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ మండల కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం గౌరవ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ తెలిపారు. అధ్యక్షుడిగా మహ్మద్ మదార్, ప్రధాన కార్యదర్శిగా వల్లె శ్యాం, కోశాధికారిగా ఈదునూరి మహేష్, ఉపాధ్యక్షులుగా కిశోర్, రమేశ్, సహాయ కార్యదర్శిగా నలుగు శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా దానం యాకయ్య, షకీర్, సుధాకర్, రవి, శ్రీనివాస్, విజేందర్, నవీన్ ఎన్నికయ్యారని ఆయన పేర్కొన్నారు. ప్రైవేట్ ఎలక్ట్రీషియన్‌ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మదార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ ఎలక్ట్రీషియన్‌కు దళితబంధు తరహాలో రూ.10 లక్షల ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని ఆయన కోరారు.

బాధ్యతల స్వీకరణ

పర్వతగిరి : మండలంలోని గుంటూరుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌ను శాలువాతో సత్కరించారు. సర్పంచ్ రేణుకనాగయ్య, వార్డు మెంబర్ లావుడ్యా కిషన్, పాఠశాల డోనర్ లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు ఉన్నారు.


సన్మానం

చెన్నారావుపేట : మండల కేంద్రానికి చెందిన సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత కంది గోపాల్ రెడ్డి ఇటీవల ఎస్ఆర్ఎఫ్ ఒలింపియాడ్ 20వ వార్షికోత్సవం సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ అవార్డుకు ఎంపికయ్యారు. దీంతో పాఠశాలలో బుధవారం ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పంట నమోదు చేయించుకోవాలి

సంగెం : పట్టా పాస్‌బుక్ లేని భూమిలో పంటలు సాగు చేస్తున్న రైతులు పంటల ఉత్పత్తులు అమ్ముకునే సమయంలో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు పంట నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి సీహెచ్. యాకయ్య బుధవారం కోరారు. భూమి వివరాల పత్రాలు, ఆధార్‌కార్డు జిరాక్స్, సంబంధిత భూమిలో సాగు చేసిన పంట వివరాలను ఆయా క్లస్టర్ ఏఈఓలకు గురువారం సాయంత్రం 5గంటల లోగా అందజేయాలన్నారు.

మెగా రక్తదాన శిబిరం



గీసుకొండ : గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారం సమీపంలోని హోల్‌సేల్ కాంప్లెక్స్‌లో వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ 75 వసంతాల వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా బుధవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. వరంగల్ ఎంజీఎం బ్లడ్ బ్యాంకు వైద్యులు, సిబ్బంది సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో 95 మంది రక్తదానం చేయగా వారికి సర్టిఫికెట్లను అందించారు. హోల్‌సేల్ కాంప్లెక్స్ అధ్యక్షుడు తోట జగన్నాథం, జిన్నింగ్, ప్రెస్సింగ్ వ్యాపారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి, కటకం పెంటయ్య, కాంప్లెక్స్ సభ్యులు పాల్గొనగా బ్లడ్ బ్యాంకు ఆర్గనైజర్ కళ్యాణి, వైద్యులు సేవలు అందించారు .

ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డు..

గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ జాన్‌పాకలో ఆరోగ్యశ్రీ డిజిటల్ హెల్త్ కార్డు కేవైసీ నమోదు శిబిరాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. అర్హులైన వారు తప్పని సరిగా కార్డును పొందాలని స్థానిక అధికారులు కోరారు.